# దానవత్వపు నీడలు

డా॥ మంతెన సూర్యనారాయణరాజు



"వృత్తిరీత్యా నేను గైనకాలజిస్టుని. అనేక మంది పేషంటుల పొట్ట, చేతులు, కళ్లు, ఆరోగ్యస్థితి చెకింగ్ కోసం వొంటి మీద చేయి వేయాల్సి వస్తుంది. సెక్స్ జరపాలనే దృక్పథంతో నేను ఆమెను ఉద్రేకరిచింది లేదు" అన్నాడు డాక్టర్ సుధీర్.

సుధీర్ ఊళ్లోకల్లా పెద్ద ఆస్పత్రిలో గైనకాలజిస్టుగా పని చేస్తున్నాడు. అతను చెయ్యి వేస్తే తగ్గని కేసంటూ లేదు. మంచి పేరు ప్రఖ్యాతులున్నాయి. డాక్టర్ నన్ను చెక్ చేసినప్పుడు డీసెంట్‌గా బిహేవ్ చెయ్యలేదంటూ హాస్పిటల్ ఎం.డి.కి, ఒక నర్స్ సోదరి రిపోర్టు చేసింది.

కమలనాథ్ అదే పెద్ద ఆస్పత్రిలో సర్జరీ స్పెషలిస్ట్. సుధీర్ మాటలు విన్నాడు. ఆలోచిస్తూనే "అది కాదు సుధీర్! ఆ అమ్మాయి చెప్పేది వేరే విధంగా ఉంది. నేను ఒంటరిగా అతని కన్సల్టింగ్ రూమ్‌కి వెళ్లాను. కళ్లల్లో కసి పెంచుకుని నా చేతిని నలిపేశాడు. నన్నేమనుకుంటున్నాడో... అని రిపోర్టు చేసింది ఆమె" అని మిత్రుడి సమాధానం కోసం ఆగాడు.

"మీరు చెప్పింది సరే! నేను చెప్పేది కాస్త వినండి. నేను వివాహితుణ్ని. నా కిద్దరు పిల్లలు. వాళ్ల అక్క రమోలా కోసం ఆమె తరచు ఈ ఆస్పత్రికి వస్తూంటుంది. స్టాఫ్ నర్స్ చెల్లెలు కాబట్టి ఫీజు లేకుండానే పరీక్షిస్తాం మనం. బాగా అందచందాలున్న స్త్రీలెందరో వస్తుంటారు, పోతూంటారు. ఈమెనే కావాలని అలా ఎందుకు చేస్తాను? నాకు వేరే పనేం లేదా? అదీ కాక డ్యూటీ అవర్స్‌లో ఆమెతో సరసాలాడటానికైనా అంత సావకాశం ఏ డాక్టర్‌కి ఉంటుంది కనుక?" అన్నాడు, తనదేం తప్పులేదన్నట్లు.

"బాగుంది వరస. పెద్దవాణ్ని నాకు తోచింది చెప్పాను. అయినా మధ్యన నాకెందుకీ గొడవ? నేను రౌండ్స్‌కి వెళ్తున్నాను. నర్స్!" అని నర్స్ రావడంతో కమల్‌నాథ్ అక్కణ్నుంచి వెళ్లిపోయాడు.

నర్స్ రమోలా చెల్లెలు, కంప్లెయింట్ చేసిన నాగరత్న అటుగా వస్తూ, సుధీర్‌కి కనిపించింది. ఆమె కళ్లు ఉబ్బి ఉన్నాయి. డిగ్రీ పాసై ఎల్.ఐ.సి, ఏజెంటుగా జీవితం సాగిస్తోంది. అవివాహిత. రాత్రంతా ఏడ్చినట్లు కళ్ల కింద నల్లని చారికలు కట్టి ఉన్నాయి. జుట్టు రేగి అదీ ఒక కొత్త అందాన్ని చాటుతోంది. గుచ్చి గుచ్చి ఆమె వైపు చూడలేకపోయాడు. నాగరత్న మాత్రం సుధీర్‌ని మింగే ఆడపులిలా చూసింది. కేరెక్టర్ లెస్ వెధవా అన్నట్లు చూస్తూంది. సన్నని

మీసకట్టును మాటిమాటికీ చేత్తో వొత్తుకోవడం సుధీర్ హాబీ. అలవాటు ప్రకారం దాన్ని కుడి చేత్తో కిందికి వత్తుకున్నాడు. ఈమె వాళ్ళక్కలాగే తానేది చేసినా పడుంటుందనుకున్నాడు సుధీర్. కాని తన అంచనా రివర్స్ అయ్యింది. హౌ టు ఎస్కేప్ అనే ఆలోచనలతో అందుకోసం మెంటల్లీ ప్రిపరేషన్ మొదలుపెట్టాడు.

ఆ కార్పొరేట్ ఆస్పత్రి ఎం.డి. డాక్టర్ రాజగోపాల్ దుందుడుకు మనిషేం కాదు. చాలా నిదానం ఉన్న వ్యక్తిలా అగుపిస్తాడు. అలా అనుకోవడం కూడా తప్పే. ఏ ఎండకా గొడుకు పట్టే సమయ స్ఫూర్తి గల నటుడు. పక్కా కేపిటలిస్ట్ మెంటాలిటీ అతనిది. సుధీర్‌దీ, రాజగోపాల్‌దీ ఒకే కమ్యూనిటీ. ఆ ఫీలింగ్ ఇద్దరిలో అంతర్లీనంగా బాగా ఉంది. కమల్‌నాథ్ మరో కులస్థుడు. ప్రైవేట్ నర్సింగ్ హోం కాబట్టి అందులో పని చేసే డాక్టర్లు, కాంపౌండర్స్, నర్సులు అంతా యాజమాన్యానికి లోబడి నడుచుకోవాలి. పెద్ద డాక్టర్ గారి అడుగులకు మడుగులు వొత్తుతూ బతకాల్సిందే! చెల్లెలు ఇంటి దగ్గర సుధీర్ విషయం రమోలా వింది. 'నాగరత్నా నే నీ విషయంలో నీకేం సహాయం చెయ్యలే'నన్నట్లు ముఖం దించుకుంది. ఆమె భర్త గోవిందు, రాజగోపాల్ తాలూకు బ్లడ్ బ్యాంకులో ఉద్యోగిగా పని చేస్తున్నాడు. గోవిందుకు కూడా రాజగోపాల్ దయాదాక్షిణ్యాల వల్లే ఆ ఉద్యోగం వచ్చింది.

అందుకోసం ఆమె నోరు మెదపడం లేదు. పొరపాటున నోరు విప్పితే ఎన్నో నిజాలు, తన జీవితంలో తన జరిగిన కొన్ని అపశ్రుతులు తన్నుకుంటూ బైటి కొస్తాయి. రమోలా నిర్లిప్తంగా ఉండిపోవడం నాగరత్న గమనించి, సుధీర్ విషయమై మళ్ళీ ఎటువంటి గలభా చెయ్యకుండా ఉండిపోయింది.

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం- ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

సుధీర్‌ని తన గదిలో పిలిపించాడు ఆ కార్పొరేట్ ఆస్పత్రి ఎం.డి. రాజగోపాల్. విషయం కదుపుతూ, "యూ సీ మిస్టరీ సుధీర్! ఇది మంచి పేరున్న ప్రైవేట్ నర్సింగ్ హోం. నువ్వు అన్నీ తెలిసున్నవాడివి. బోలెడు పేరుంది. గైనకాలజిస్టుగా, మంచి భవిష్యత్తుంది నీకు. కీపిట్ అప్. జనంలో చెడ్డ పేరొస్తే మళ్ళీ పోదు. ఎనీ హౌ...నీ ప్రైవేట్ విషయాలు నాకనవసరం. మన సంస్థని దృష్టిలో పెట్టుకుని బాడ్ క్రియేట్ కానివ్వద్దు. చెప్పాల్సింది చెప్పాను. టేక్ యువర్ ఓన్ ఛాయిస్" అని ఫోన్ రింగ్ చెయ్యడంలో నిమగ్నమయ్యాడు. అక్కడున్న వ్యక్తిని పట్టించుకోవడం లేదంటే, వెళ్ళి నీ పనిచేసుకోమని అర్థం. వస్తానని కళ్ళతో చెప్పి, సుధీర్ పెద్ద పెద్ద అంగలేసుకుంటూ అక్కణ్ణుంచి తన దారిన తాను వెళ్ళిపోయాడు.

ఇంటి దగ్గర నాగరత్న, రమోలా-ఇద్దరూ సుధీర్ గురించి ఎక్కువగా మాటా మాటా అనుకున్నారు. రమోలా చెల్లెలికి సర్దిచెబుదామని, "నాగీ... ఎందుకు చెబుతున్నానో విను. మనం సామాన్యులం. ఆ సుధీర్ గాడు తేనె పూసిన కత్తి. కంటికి ఇంపుగా ఆడది కనిపిస్తే అనుభవించా మారాలు అన్వేషించే కిరాతకుడు. కడుపంతా కాలకూటవిషం నింపుకున్న క్రూరుడు. నా మాట విని, జరిగింది జరిగినట్లుగా మరిచి పో..." అంటూ శతవిధాల నచ్చజెప్పింది.

నాగరత్న, అక్క చెప్పిన ఉపశమనవాక్యాలు విని ఆ గొడవ గురించి ఆలోచించడం మానేసింది.

కపాలీపూరి అనే మిత్రుడు అమ్‌స్టర్‌డాంలో పని చేస్తున్నాడు. ఆ పూరి, సుధీర్‌కి సెక్స్ ఎడ్యుకేషన్‌లో గురువు. ఇద్దరూ ఒకసారి లక్నోలో కలిశారు. సూపర్ మార్కెట్‌లో పని చేస్తూ డాలర్స్ సంపాదిస్తున్నాడు. ఈ మధ్యే ఇండియాకి తిరిగి వచ్చాడు. అక్కడ రెండేళ్లున్నాడు. వాడొక శృంగారపురుషుడు. సెక్స్ విషయంలో ఎన్నో జిమిక్కులు అక్కడ చెయ్యబోయి తన్నులు తిని, తిరిగి ఇండియా కొచ్చేశాడు. పనిలో పనిగా సుధీర్‌ని చూడ్డానికి ఆంధ్రాకొచ్చాడు. సుధీర్‌కి, "శిష్యా! నువ్వే లేడీనైనా ట్రాప్ చేసి లొంగదీసుకునేముందు ఓ ఫ్రెంచి కిస్ ఇచ్చి వశపరుచుకోవచ్చు" నని చెబుతూ, వాడిలో చెవులో ఊదాడు. అప్పట్నుంచీ సుధీర్ పిల్లల తండ్రి అయినా కూడా ఇది ఎవరి మీద ప్రయోగిద్దామనే ఆలోచనలో పడ్డాడు. నాగరత్న స్మృతిపథంలో కొచ్చింది. తన గెటప్, అన్నీ మార్చేశాడు. టింగురంగడిలా జీన్స్ పాంట్స్ వెయ్యడం, పెర్‌ఫ్యూమ్స్ అధికంగా వాడడం మొదలుపెట్టాడు. పూరీ యు.పి.కి వెళ్లిపోయాడు.

నాగరత్న కాకుండా మరో పిల్లైతే, అతని స్టేటస్ వగైరాలకు వెంటపడేదే! కాని ఆమె నిగ్రహం ఉన్న యువతి. అందుకే సుధీర్ తొలి ప్రయత్నమే బెడిసి కొట్టింది. మారుతీ జెన్ కారు మీద వాళ్లింటి ముందు నుంచే పని వున్నా లేకున్నా, తన దాబ దర్పాలు ప్రదర్శిస్తూ వస్తూ పోతూ కనిపించసాగాడు. కొద్ది రోజుల్లోనే హేండ్ సమ్‌గా స్లిమ్‌గా తయారయ్యాడు.

ముందు మూడు-నాలుగు రోజులు నాగరత్న అతనిని పట్టించుకోలేదు. వర్షాకాలం ప్రవేశించింది. పొరుగూర్లో ఏదో డెలివరీ తాలూకు మైనర్ ఆపరేషన్ పడితే, లోకల్ లేడీ డాక్టర్ ఇతని ఎడ్వయిజ్ కోరింది. అందుకని వెళ్లి తిరిగొస్తున్నాడు సుధీర్. నాగరత్న మోపెడ్ ఆపి, ఒక చోట పెట్రోలు కోసం నిరాశగా నిలబడి వుంది.

చినికి చినికి గాలివాన అవుతున్నట్లుగా పెద్దగా ఈదరగాలులు వీస్తున్నా యి. ఒక పక్క ఉరుములు, మెరపులు. చీకటి వ్యాపించసాగింది. ఊళ్లోకి ఎంటరవ్వాలంటే కనీసం రెండు కిలో మీటర్లు పోవాలి. ఇంటికి వెళ్లాలంటే మరో ఎనిమిది కిలో మీటర్లు వెళ్లాలి. పిచ్చిదానిలా తడుస్తూ నిస్సహాయం గా ఊరి బయట ఒకపాడు బడ్డ బంగ్లా చూరున నిలబడి వుంది. అనుకోకుండా వర్షం పడుతున్నా, కలర్ గ్లాసెస్ లోంచి సుధీర్ అటు చూశాడు. నాగరత్న ఆకస్మికదర్శనం కలిగేటప్పటికి మనసులో కోరిక మెదిలింది. మంచి సమయం మించిన దొరకదు. ఈ ఛాన్సు మిస్ కాకూడదనుకుని పక్కగా వెళ్లి కారు ఆపాడు.

దూరంగా తెలుసున్న కొట్టువాడుంటే పిలిచి, "ఈ మోపెడ్ నీ దగ్గర్నుంచు. రేపొచ్చి తీసుకెళ్తుందీమె" అన్నాడు. డాక్టర్‌ని గుర్తించిన అతగాడు దణ్ణం పెట్టి, అలాగే అని దాన్ని నడిపించుకు వెళ్లాడు.

"నాగరత్నా! ప్లీజు... ఎక్కు. నా కారెక్కు. నిన్ను మీ ఇంటి దగ్గర విడిచి పెడతా... అరే నా మీద నమ్మకం లేదా...? అయితే వద్దులే!" అన్నాడు, తిరిగి బయల్దేరబోతున్నట్లుగా హంగు చేస్తూ,

నాగరత్నకి సుధీర్ కారులో ప్రయాణం చెయ్యడం ఇష్టం లేదు. అయినా బట్టలు సగం వరకూ తడిసిపోయాయి. లోపల్నుంచి చలి పుట్టుకొస్తూంది. సిగ్గుపడుతూ బ్యాక్ డోర్ తీసి కూర్చుండబోయింది.

"ఫ్రంట్‌కి రాకూడదూ? కమాన్ యూర్!" అన్నాడు.

"పరవాలేదు ఇక్కడ కూర్చుంటా లెండి" అంది.

ఇంక ఆమెను అభ్యంతరపెట్టలేదు. పెడితే, నే వెళ్తాననో, నా దారి నే చూసుకుంటాననో అనేస్తుంది. ఇద్దరి మధ్య మాటలు ఆగిపోయాయి.

కారు పదినిముషాల్లో ఒక చోట ఆగింది. బాక్ డోర్ తీసి దిగమన్నాడు. నాగి ఇక్కడ కెందుకు తీసుకొచ్చినట్లు అన్నట్లు ముఖం పెట్టింది. చిరునవ్వు ముఖాన పులుముకుంటూ సుధీర్, "జస్ట్ ఏదన్నా... తాగి వెళదాం" అన్నాడు. సరే అన్నట్లు అతని కూడా బయల్దేరింది.

ఒక కాస్ట్లీ క్యాంటీన్‌లో కెళ్లారు. అదీ ఊరికి దూరంగానే వున్నదనే చెప్పాలి. రెండు కాఫీలు ఆర్డర్ ఇచ్చాడు. బేరర్ అవి తెచ్చి టేబుల్ ముందు పెట్టాడు. చెరొక కప్పూ తీసుకుని కాఫీ తీసుకోసాగారు. సుధీర్ చూపులు ఆమె శరీరంలో తడిసిన భాగాల వైపు ఆబగా పరిగెడుతున్నాయి. నవ్వుతూ "నాగరత్నా! నేనంటే నీ కెందుకంత కోపం? నేనేం పాపం చేశాను చెప్పు? నీ అందమంటే పడి ఛస్తాను. అది ఆరాధించే కొద్దీ నా మనస్సు ఇంకా ఆరాధించమంటూ గోలపెడ్తుంది" అంటూ ఆమె పక్కకు జరిగి, పిరుదుల్ని తాకబోయాడు సుధీర్.

నాగరత్న దూరంగా జరిగింది. బిల్ ప్లేటుతో బేరర్ రాగానే ఇరవై నోటు పెట్టి, మిగిలింది టిప్పుగా తీసుకొమ్మని లేచాడు. అతన్ని అనుసరించింది నాగరత్న.

తిరిగి కారు ఎత్తు నుంచి కిందికి దిగాలి. వాన ఎడ తెరిపి లేకుండా అలాగే పడుతూనే ఉంది. బాగా డౌన్ లోకెళ్లాకా పక్కగా ఒక చెట్టు దగ్గర ఆపాడు. ఫ్రెంట్ లైట్స్ చిన్నవి వేశాడు. బ్యాక్ రెడ్ లైట్లు వేశాడు. సడెన్‌గా డోర్ తీసి బ్యాక్ సీట్లోకి వచ్చాడు.

నాగరత్న అతనక్కడికి వస్తాడని ఊహించలేకపోయింది. ఏదో బుగ్గన పలుకుల్లాంటివి వేసుకున్నాడు. పెడసరంగా ముఖం పెట్టినా నాగరత్న మీదికి ఉరికి, ఆమెను ఆక్రమించబోయాడు. పెనుగు లాడింది నాగి. గాజులు బద్దలయ్యాయి. రక్కబోయింది. గిచ్చింది. కళ్లజోడు బద్దలు గొట్టింది. కోరిక నిండిన కళ్లలో అతగాడు నాగరత్న మీద బలాత్కారం సాగించే ప్రయత్నం నుంచి విరమించు కోలేదు.

ఇష్టం లేకపోయినా, పెడముఖం పెట్టినా, నాగరత్నం పెదాల్ని బంధించి ఒక ఫ్రెంచ్ కిస్ ప్రెజెంట్ చేశాడు. అంతే... నాగరత్న నోట్లోకి ఏదో మత్తుపదార్థం జారవిడిచి నట్టైంది. ఆమెను రాను రాను మత్తు అవహించసాగింది. గాలిలో శరీరం తేలిపోతోంది. నాగరత్న వొంటి మీద వస్త్రాల్ని ఒక్కొక్క దాన్నే లాగే ప్రయత్నం ప్రారంభించాడు. కొన్ని క్షణాలలో సుధీర్ కామవాంఛ తీరి పోనుంది. నాగరత్న శీలం కబళింపునకు గురి కాబోతూంది.

అటుగా వస్తున్న పోలీస్ జీప్‌లో ఎస్.ఐ. అంత వర్షంలోనూ ఈ ఆగిన కారును చూశాడు. అనుమానం వచ్చి జీప్‌ను ఆపమన్నాడు. పరుగుపరుగున వచ్చి కలర్ గ్లాసు మీద టక్‌టక్‌మని లాఠీతో కొట్టాడు.

సుధీర్ కంగారుగా డోర్ తెరిచాడు. రెడ్ హేండెడ్‌గా తప్పు చేయ బోయి దొరికిపోయాడు. పోలీసులు అతని చేతలకు బేడీలు తగిలించారు. ఆమెను వారే సహాయం చేసి బట్టలు సర్దుకోమని చెప్పి జీపు దగ్గరకు నడిపించుకు తీసుకెళ్లారు. కారు దగ్గర కానిస్టేబుల్‌ని కాపలా ఉండమని, మిగిలిన అంతా పోలీస్ జీప్ మీద పట్టణం వైపు ప్రయాణం సాగించారు.

అత్యాచారం జరగలేదని తేలింది. నాగరత్నను వశపరుచుకోవడానికి ముందు డాక్టర్ సుధీర్, తాను ఆమెకు పెట్టిన ముద్దు ద్వారా ఒక రసాయనాన్ని ఆమె నోట్లోకి వదిలాడు. ఆ కారణంగా ఆమె మత్తులోకి వెళ్లినట్లు తెలిసింది. అదృష్టవశాత్తూ నాగరత్న సకాలంలోనే పోలీసుల చేత రక్షింపడింది. నిద్రావస్థ నుండి సాధారణస్థితికి రావడానికి డాక్టర్ ఏదో ఇంజక్షన్ చేశాడు. సంఘటన జరిగిన స్థలం నుండి పోలీసు స్టేషన్‌కి తీసుకువెళ్లి కేసు నమోదు చేసి. వెంటనే సుధీర్‌ని రిమాండ్‌కి పంపించారు. రమోలా వాళ్ల బంధువులు, కొన్ని మహిళాసంఘాల ప్రాపకంతో, కేసు సుధీర్ చుట్టూ ఉచ్చులా బిగుసుకుపోయింది. పోలీస్ కేసు కోర్టుకెళ్లి వాదోపవాదాలు జరిగి జడ్జిమెంటుకు రాసాగింది.

అత్యాచారం జరగలేదని తేలింది. నాగరత్నను వశపరుచుకోవడానికి ముందు డాక్టర్ సుధీర్, తాను ఆమెకు పెట్టిన ముద్దు ద్వారా ఒక రసాయనాన్ని ఆమె నోట్లోకి వదిలాడు. ఆ కారణంగా ఆమె మత్తులోకి వెళ్లినట్లు తెలిసింది. అదృష్టవశాత్తూ నాగరత్న సకాలంలోనే పోలీసుల చేత రక్షింపడింది. నిద్రావస్థ నుండి సాధారణస్థితికి రావడానికి డాక్టర్ ఏదో ఇంజక్షన్ చేశాడు.

రాజగోపాల్, సుధీర్ బంధువులు కేసును తారుమారు చెయ్యాలని శతవిధాల ప్రయత్నాలు చేశారు. లాభం లేకపోయింది. ఐ.పి.సి. 376 సెక్షన్ ప్రకారం, ఎటెంటెడ్ రేప్‌గా నిర్ధారించి, 7 సంవత్సరాల కఠినకారాగారశిక్ష వేశారు. హై కోర్టుకు అప్పీలు చేసే అవకాశం కల్పించింది కోర్టు. సుధీర్‌ని జైలుపాలు చేసినందుకు కావాలనే రమోలా ఉద్యోగం-డ్యూటీ సరిగా చెయ్యడం లేదనే నెపంతో తీసి వేశారు. అదే విధంగా ఆమె భర్త గోవిందం ఉద్యోగం కూడా కారణం చెప్పకుండా మా చుట్టం ఉన్నాడని చెప్పి ఊడబీకి ఇంటికి పంపించారు. ఎం.డి. రాజగోపాల్ పాత్ర ఇందులో అధికంగా ఉంది.

మూడుసార్లు సుధీర్ భార్య, నాగరత్నను చంపుతానని బెదిరిస్తూ ఫోన్ చేసింది. ఇంక ఓపిక పట్టి లాభం లేదని, పోలీసుల నాశ్రయించింది నాగరత్న. రమోలా, గోవిందు ఇద్దరూ పదవీచ్యుతు లయ్యాకా, మరో చోట రమోలా వెంటనే స్టాఫ్ నర్స్‌గా అప్పాయింటయ్యింది. గోవిందు ఒక కాన్వెంటులో టీచర్‌గా ఉద్యోగం సంపాదించాడు. ఏవో ఒకటి-రెండు డిపార్టుమెంటు టెస్టులు రాసి. నాగరత్న ఎల్.ఐ.సి. ఏజెంటు నుండి డెవలప్‌మెంటు ఆఫీసర్‌గా ప్రమోట్ అయ్యింది. చదివిన డిగ్రీకి సార్థకత చేకూరింది. కాలం కలిసొచ్చి నాగరత్నకి ఒక చక్కని సంబంధం కుదిరి, పెండ్లి కూడా చేసుకుని ఒక ఇంటి ఇల్లాలయ్యింది.

కష్టాలు తీరాయి అనుకునేంతలో, రమోలా భర్త గోవిందు, చైన్ స్మోకింగ్ కారణంగా గుండె పోటుతో మరణించాడు. అక్కాచెల్లెళ్లు ఎంతగానో వ్యథ చెందారు. నాగరత్న భర్త ప్రతాప్, వదినగార్ని, భార్యను ఓదార్చాడు. సుధీర్ భార్య, రౌడీల్ని పంపి, నాగరత్నను చంపించబోయింది. లక్కీగా, ప్రతాప్ వాళ్ల రాకను పసిగట్టి, పోలీస్ రిపోర్టు ఇచ్చాడు. వాళ్లు రంగంలోకి దిగారు. రౌడీలతో పాటు వాళ్లని పురమాయించిన వ్యక్తి ఫలానా అని వారు చెప్పడంతో, సుధీర్ భార్యను కస్టడీలోకి తీసుకున్నారు.

# సంతకంలో తొంగిచూసే వ్యక్తిత్వం

ప్రతివ్యక్తికీ కలిగే గుర్తింపు అతని వ్యక్తిత్వాన్ని బట్టే వుంటుంది. అందుకనే సంతకాన్ని మనిషి వ్యక్తిత్వానికి దర్పణంగా భావిస్తారు. దాని వల్ల వ్యక్తుల మానసికపరిస్థితి స్పష్టమవుతుంది.

సంతకం చేసేటప్పుడు, అక్షరాలను గుండ్రంగా తిప్పి తిప్పి అలంకరించి రాసేవారు, కళాకారులు, గాయకులు, హాస్యస్ఫూర్తి గలవారూ, ఏదో ఒక కళలో చక్కని ప్రవేశం గలవారై వుంటారు.



సగం సగం అక్షరాలను చాలా గుండ్రంగా రాసేవారు, అసామాన్యవ్యవహారం గలవారై వుంటారు. వీరు విశ్వసనీయులు కారు. కూటనీతితో చాతుర్యవ్యాపారులుగానూ, ధనసంపాదనే లక్ష్యంగానూ జీవిస్తారు.

స్పష్టంగా రాసినప్పటికీ, చివరి అక్షరాలను లేదా వాక్యాలను పైకి వెళ్లే విధంగా రాసేవారు, కుశాగ్రబుద్ధితో, అందరితో కలివిడిగా, మృదుభాషులై వుంటారు. వీరు పరోపకారులుగానూ, సద్భావనలతోనూ వుంటారు. వీరు రచయిత, కవి, ఉపాధ్యాయులు కావచ్చు. సర్వగుణసంపన్నులైన వీరు, సమాజంలోనూ, కుటుంబంలోనూ గౌరవం పొందుతారు.

తొలి అక్షరాన్ని చాలా పెద్దదిగానూ, మిగతావాటిని చిన్నవిగానూ, సుందరాక్ష తితోనూ రాసేవారు, విలక్షణప్రతిభావంతులూ, కీర్తి పొందినప్పటికీ సంతోషస్వభావులై వుంటారు. వీరు మెల్లమెల్లగా ఉన్నత పదవులను పొందుతారు.

తొలి అక్షరాన్ని చిన్నదిగానూ, ఇంటి పేరును పూర్తిగానూ స్పష్టంగానూ రాస్తూ, పేరు కింద చుక్కలు పెట్టేవారు, ధనవంతులు, ఆస్తికులు, వ్యవహారకుశలులు, మృదుభాషులు అయి వుంటారు. ఇలాటి వారు సంతోషప్రవృత్తి గలవారవటం చేత, నిరంతరం సుఖంగా వుంటారు.

చాలా సంక్షిప్తంగానూ, చిన్నదిగానూ, అక్షరాలను కత్తిరించీ, విడదీసీ, ఇతరులకు తమ సంతకం అర్థం కాకుండా చేసేవారు, ధూర్తులు, చతురులు, చోరులు, స్వలాభం కోసం ఇతరులకు హాని కలిగించేవారై వుంటారు. వీరు రాజకీయాల్లోనూ, అపరాధపరిశోధకులుగానూ, కోర్టువ్యవహారాలు గలవారుగా రాణిస్తారు. తప్పుదోవల్లోనూ లేదా షార్ట్ కట్ దారుల్లోనూ ధనసంపాదన కోసం అర్రులు చాస్తుంటారు.

సంతకం కింద రెండు గీతలు గీచేవారు, భావుకస్వభావులై వుంటారు. అభద్రతాభావంతో నిండిన కుటుంబసభ్యులు గలవారుగానూ లేదా సహోద్యోగుల మధ్య ఉపేక్షితులైనవారై వుంటారు.

సంతకం చివరి అక్షరాల కింద ఒకటి–రెండు చుక్కలు పెట్టేవారు, తాము చెప్పేదాంట్లో కచ్చితంగానూ, ప్రతిభావంతులూ, అందరికీ నచ్చిన వారూ అవుతారు. ఏ పనిలో కల్పించుకుంటారో, దాన్ని పూర్తి చేసి కానీ వదలరు. ఇలాంటివారి సహాయం కోసం గొప్పవారు సైతం ఉత్సుకులవుతుంటారు. వీరి కీర్తిప్రతిష్ఠలకు కానీ, ధనానికి కానీ లోపం ఏర్పడదు.

**-రంజని**

రాజగోపాల్ బెయిల్ ఇప్పించటం కోసం తన ప్రాపకం అంతా వినియోగించడంతో, యాంటిసిపేటరీ బెయిల్ దొరికి బైటికి రాగలిగింది.

అనారోగ్యం కారణంగా సుధీర్‌ని ఆస్పత్రికి తీసుకొచ్చారు. తమ ఆస్పత్రిలోనే ఎడ్మిట్ చేశారు. పక్కనున్న సెంట్రీకి పాస్ కెళ్తానని చెప్పి డాక్టర్ సుధీర్ బాల్కనీలోకొచ్చి, మూడో అంతస్తులో నుంచి కిందికి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. చనిపోయేముందు, "నా చావుకు నాగరత్న కారణం" అని చిన్న చీటీ మీద రాసిపెట్టుకున్నాడు. సుధీర్ భార్యాపిల్లల్ని అతని మావగారు, అత్తగారు చేరదీసి, కర్మకాండ జరిపించారు. లేని పోని తద్దినంలా చస్తూ చస్తూ సుధీర్ రాసి పెట్టిన పగ సాధింపు లెటర్ నాగరత్నను క్రుంగదీసింది. తనని అనుభవించ చాలనుకున్నాడు. అది తీరనందుకు బతికుండీ సాధించాడు. చచ్చీ సాధిస్తున్నాడని ఎంతగానో దిగులుపడింది. మంచి లాయర్ దొరక టంతో, సుధీర్ ఉత్తరం, నాగరత్నాన్ని ఇబ్బందుల పాలు చెయ్యడానికి రాసిందేనని కోర్టులో రుజువై కేసు కొట్టేశారు.

మూడో నెల గర్భవతిగా ఉండగా, ఒక గుండె జబ్బు మనిషి చేత లక్ష రూపాయలకు ఇన్సూరెన్స్ చేయించారు. నాగరత్న దగ్గర ఏజెంటు. అతను పెద్దగా చదువుకున్నవాడు కాదు. దొంగ మెడికల్ సర్టిఫికెట్ రాజగోపాల్ తానివ్వకుండా, ప్రీ-ప్లాన్డ్‌గా వేరొక డాక్టర్ రేపు రిటైరవుతున్న వాడితో ఇప్పించాడు. నెల తిరక్కుండా ఆ గుండె జబ్బు పేషెంటు చనిపోయాడు. డెత్ క్లెయిం కోసం రాజగోపాల్ ఫ్రెండ్ గవర్నమెంటు సివిల్ సర్జన్ చెకప్ చేస్తే, అతనొక గుండె జబ్బు మనిషని రిపోర్ట్‌లో తేలింది. ఎల్.ఐ.సి. ఏజెంట్ ఏజెన్సీ ఊడిపోయింది. పాపపుణ్యాలు తెలీని నాగరత్నకు కూడా డెవలప్‌మెంటు ఆఫీసర్‌గా సస్పెన్షన్ నోటీసు వచ్చింది. గత్యంతరం లేక కోర్టు నాశ్రయించింది నాగరత్న. పాత లాయర్నే కలిసి వ్యవహారం చెప్పింది.

ఫార్మాలిటీస్ అన్నీ పూర్తయ్యి కేసు విచారణ కొచ్చేటప్పటికి, ఇదంతా రాజగోపాల్, సుధీర్ చుట్టాలు, నాగరత్న ఉద్యోగం ఊడగొట్టించాలని చేసిన కుట్ర అని తేలింది. అతికష్టం మీద సాక్ష్యాధారాలు దొరికాయి. రిటైర్ అయిన డాక్టర్, "నాకేం తెలీదు. రాజగోపాల్ ఇలా చెయ్యమన్నాడు. నేను చేశా"నని నిజం చెప్పేశాడు. చచ్చీచెడి నాగరత్న సస్పెన్షన్ రద్దయ్యింది. రాజగోపాల్‌ని కోర్టు గట్టిగా మందలించింది.

ఉన్నవాడు ఏది చేసినా చెల్లుతుందనుకోవడం మూర్ఖత్వం. దానవత్వపునీడలు సుధీర్ రాజగోపాల్ లాంటి వారి నుంచి ఒక నాగరత్న, రమోలా, గోవిందు లాంటి వారెందరి మీద పడుతున్నాయి పెద్ద ఆశ్చర్యపోవలసిన పనేముంది చెప్పండి! ●